సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 28 : గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పామెన మాజీ సర్పంచ్ దావల్‌గారి గోపాల్‌రెడ్డి అన్నారు. పామెన గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించి మాట్లాడారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యలు లేని గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో గోపాల్, దావల్‌గారి చంద్రారెడ్డి పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత.. ఒకరికి రిమాండ్

నందిగామ, ఫిబ్రవరి 28 : నందిగామ మండలం పారిశ్రామిక ప్రాంతంలో ఓ వ్యక్తి గంజాయి అమ్ముతున్నట్లు నందిగామ ఎస్ఐ గోపాలకృష్ణకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో మంగళవారం సాయంత్రం పోలీసులతో కలిసి గంజాయి తరలిస్తున్న ఒడిసా రాష్ట్రానికి చెందిన మానస్ రంజన్ ప్రధాన్(36)ను పట్టుకునే క్రమంలో పారిపోయే ప్రయత్నం చేశారు. పోలీసులు వెంబడించి అతడి బ్యాగులో ఉన్న 6 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. 6 కిలోల గంజాయి, ఒక సెల్ ఫోన్, రూ.490 నగదును సీజ్ చేసి నిందితుడిని బుధవారం రిమాండ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఒడిసాకు చెందిన ఎ1 విరుపాక్ష వద్ద మానస్ రంజాన్ ప్రధాన్ గంజాయి తీసుకువచ్చి పారిశ్రామిక ప్రాంతంలో అమ్ముతున్నట్లు ఆయన తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

కడ్తాల్, ఫిబ్రవరి 28: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జడ్పీటీసీ దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్ అన్నారు. బుధవారం పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా జన్మదినం సందర్భంగా మండల కేంద్రం పాలశీతలీకరణ కేంద్రం, బస్టాండ్ ఆవరణలో ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడు తూ పర్యావరణాన్ని కాపాడటానికి విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. వాతావరణ సమతుల్యతకు సమృద్ధిగా వానలు కురువడానికి విరివిగా మొక్కలు నాటాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సత్యం, పీఏసీఎస్ డైరెక్టర్లు వీరయ్య, రమేశ్, వెంకటయ్య, సేవ్యానాయక్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, నాయకులు శ్రీకాంత్, పాండు, వినోద్, రమణ, శ్రీను, ఇర్షాద్, రమేశ్, కృష్ణ, సురేశ్, సతీశ్, రామచంద్రయ్య, మహేశ్, అంజి, సాయి, ఉపేందర్, జగదీశ్, సంతోశ్, శివరాజు, రామకృష్ణ నరేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిరోజు సజావుగా

- ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు
- కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు

షాద్‌నగర్‌టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష రాసేందుకు వెళ్తున్న విద్యార్థులు

షాద్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 29 : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. షాద్‌నగర్ పట్టణంలో 6 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు కొనసాగాయి. 1886 మంది సాధారణ విద్యార్థులకు 1779 మంది హాజరయ్యారు. అదే విధంగా 490మంది ఒకేషనల్ విద్యార్థులకు 450 మంది హాజరయ్యారు. మొత్తం 147మంది విద్యార్థులు మొదటి రోజు పరీక్షకు గైర్హాజరైనట్లు కస్టోడియన్లు వీ. శ్రీకాంత్, చంద్రశేఖర్ తెలిపారు.

ఆమనగల్లులో పరీక్షా కేంద్రం వద్ద హాల్ టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

ఆమనగల్లు : ఆమనగల్లులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు సజావుగా జరిగాయి. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అన్ని వసతులు కల్పించారు. 375 విద్యార్థులకు 25 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు సీఎస్ వెంకటయ్య తెలిపారు.

1197 మంది హాజరు

చేవెళ్లటౌన్ : చేవెళ్ల మండల కేంద్రంలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు పరీక్ష జరిగింది. విద్యార్థులు అరగంట ముందుగానే కేంద్రాలకు చేరుకున్నారు. మొత్తం 1197 మంది విద్యార్థులకు 1131 మంది పరీక్షకు హాజరయ్యారని కస్టోడియన్ నరేశ్ కుమార్ తెలిపారు.

శంకర్‌పల్లి : చైతన్య కళాశాలలో 261 మంది విద్యార్థులకు 254 మంది, టీఎస్ మాడల్ కళాశాలలో 333 మంది విద్యార్థులకు 306 మంది, వాసవి ఒకేషనల్ కళాశాలలో 198 మంది విద్యార్థులకు 195 మంది, వివేకానంద కళాశాలలో 268 మందికి 255 మంది పరీక్షకు హాజరయ్యారు.

మొయినాబాద్ : మొదటి రోజు ఇంటర్ పరీక్షలు సజావుగా జరిగాయి. బుధవారం ప్రారంభమైన పరీక్షలు పకడ్బందీగా నిర్వహించారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్‌లోని ఎన్‌టీఆర్ కళాశాల, మొయినాబాద్ మండల కేంద్రంలోని సిద్దార్థ డిగ్రీ కళాశాల, చాలెంజర్ ఇంటర్ నేషనల్ కళాశాలతో పాటు చిలుకూరు రెవెన్యూలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు కళాశాలలో, పెద్దమంగళారం గ్రామ రెవెన్యూలో ఉన్న తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్‌టీఆర్ కళాశాలలో 293 మంది, సిద్ధార్థలో 253 మంది, చిలుకూరు గురుకుల కళాశాలలో 352 మంది, తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాలలో 293 మంది, చాలెంజర్ కళాశాలలో 352 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 1457 మంది హాజరైనట్లుగా అధికారులు పేర్కొన్నారు.

పరీక్ష కేంద్రం వద్ద తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు

బొదునంపల్లిలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ

మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను జ్ఞాపికతో సత్కరిస్తున్న గ్రామస్తులు

షాద్‌నగర్, ఫిబ్రవరి 28 : కేశంపేట మండలం బొదునంపల్లి గ్రామంలో బుధవారం బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠను భక్తి శ్రద్ధలతో నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరై పూజల్లో పాల్గొన్నారు. పార్వతీ పరమేశ్వరుల ప్రతిరూపమే బొడ్రాయి అని, గ్రామీణ ప్రాంతాల్లో అనతి కాలంగా వస్తున్న సంప్రదాయాలను గౌరవించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈటె గణేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, నవీన్‌కుమార్, శ్రీనివాసులు, శ్రీశైలంగౌడ్, మన్మద్‌రెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న ప్రజలు

షాబాద్, ఫిబ్రవరి 28: గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తిర్మలాపూర్ మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం తిర్మలాపూర్ గ్రామంలో చేవెళ్ల పట్టణానికి చెందిన పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, వైష్ణవి, భార్గవి, శ్రీకాంత్, సబిత, సత్యం, రఘువరన్, షేక్‌నవాజ్ పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీగా ప్రవళిక ఎన్నిక

ఎంపీటీసీలతో వైస్ ఎంపీపీ ప్రవళికావెంకట్‌రెడ్డి

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 28 : వైస్ ఎంపీపీగా ప్రొద్దుటూర్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ బొల్లారం ప్రవళికను ఎన్నుకున్నారు. బుధవారం చేవెళ్ల డీఎల్‌పీవో సతీశ్, ఎంపీడీవో వెంకయ్య ఆధ్వర్యంలో ఎంపీటీసీలు ప్రవళికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత సంవత్సరం వైస్ ఎంపీపీ రాములమ్మ మృతి చెందడంతో ఈ ఎన్నికను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మ, ఎంపీటీసీలు సరిత, మల్లమ్మ, యాదగిరి, వెంకట్‌రెడ్డి, నాగేందర్, మేఘన తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు మౌలిక వసతులు కల్పించాలి

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శంకర్ తదితరులు

షాద్‌నగర్‌రూరల్, ఫిబ్రవరి 28 : రామలింగేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేసే భక్తులకు అన్ని మౌలిక వసతులను కల్పించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ ఆలయ అధికారులకు సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడపత్రికను బుధవారం ఆయన అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని.. భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, మూత్రశాలలు, సేద తీరేందుకు టెంట్లు వంటి వసతులను సమకూర్చాలన్నారు. భక్తులు ఆలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్మెల్యే కోరారు. ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంపత్‌కుమార్, ఎంపీటీసీ అరుణ, ఈవో శివకుమార్ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఉత్తమ అవార్డు

ఇబ్రహీంపట్నంరూరల్, ఫిబ్రవరి 28 : ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ప్రాంతంలో పేద ప్రజలకు, విద్యార్థులకు లయన్స్ క్లబ్ సెక్రటరీ, లయన్ కేవీ రమేశ్‌రాజు అందించిన సేవలకు గుర్తింపుగా బుధవారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన లయన్స్‌క్లబ్ సమావేశంలో ఇంటర్నేషనల్ 320సీ రీజియన్ చైర్‌పర్సన్ లయన్ సాధు శ్యామప్రసాద్ చేతుల మీదుగా అవార్డు అందజేశారు. తమ సేవా కార్యక్రమాలు గుర్తించి అవార్డు అందించటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఇందూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

పూలే విగ్రహ ఏర్పాటుకు విరాళాన్ని అందజేస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, ఫిబ్రవరి 28: మహనీయుల అడుగుజాడల్లో నడవాలని జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని చరికొండ గ్రామంలో ఏర్పాటు చేయనున్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్ఠాపనకు బుధవారం జడ్పీటీసీ రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆయన రూ.10,116ను నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ నేటి తరం యువత మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకొని ముందుకెళ్లాలని తెలిపారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు పూలే చేసిన కృషి మరవలేనిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు జంగయ్య, యాదయ్య, దుర్గయ్య, శ్రీనివాస్, మహేందర్, శ్రీశైలం, వేణు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ ..

ఆమనగలు, ఫిబ్రవరి 28 : మున్సిపాలిటీ పరిధిలోని అరబిందో హైస్కూల్‌లో బుధవారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి, అకాడమీ అడ్వైజర్ సుధీర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 28 : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేం మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం గడ్డిఅన్నారం డివిజన్ వివేకానందనగర్‌కాలనీలో రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ప్రేం మహేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేం మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులు, పర్యావరణ సమస్యల నేపథ్యంలో ప్రజలు తరుచుగా పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శంకర్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ ప్రేం మహేశ్వర్‌రెడ్డి

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

- ఘనంగా జాతీయ సైన్స్‌డే
- సైన్స్ ప్రాధాన్యతను వివరించిన ఉపాధ్యాయులు

చేవెళ్ల బాలికల గురుకుల పాఠశాలలో ప్రయోగాలను తిలకిస్తున్న ఆర్‌సీవో డాక్టర్ శారద

మొయినాబాద్, ఫిబ్రవరి 28 : సైన్స్‌తోనే మానవ జాతి మనుగడ అని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల రంగారెడ్డి-హైదరాబాద్ వెస్ట్ రీజియన్ కో ఆర్డినేటర్ డాక్టర్ శారద అన్నారు. మండల పరిధిలోని తోలుకట్టా గ్రామ సమీపంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గాంధీ కింగ్ ఫౌండేషన్ చైర్మన్ ప్రొఫెసర్ ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. 5 నుంచి 9వ తరగతి విద్యార్థులు వివిధ అంశాలపై ప్రయోగాలను ప్రదర్శించి అతిథులకు వివరించారు. నిమిదిటింలను ఎంపిక చేసి మెడల్స్‌ను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్స్ కల్పన, అమరావతి, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు అనిత, శ్వేత, లావణ్య, సంధ్య, జ్యోతి, తులసి, కవిత, సత్విందర్, అర్పణ, పీఈటీలు సవిత, ప్రత్యూష పాల్గొన్నారు.

సర్ సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

అబ్దుల్లాపూర్‌మెట్ : మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమలో దాగిఉన్న పరిజ్ఞానాన్ని ఉపయోగించి పలు రకాల పరికరాలను తయారుచేసి సైన్స్‌డేలో ప్రదర్శించారు. అనంతరం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి ఆర్గానిక్ వస్తువులు ఏవిధంగా మన ఆరోగ్యాన్ని కాపాడుతాయో తెలియజేశారు.

బాలుర పాఠశాలలో సైన్స్ దినోత్సవం

షాబాద్ : షాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. బుధవారం పాఠశాలలో సైన్స్ మేధావి సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ : బాలుర ఉన్నత పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

సైన్స్‌తోనే మానవ మనుగడ

షాద్‌నగర్‌రూరల్ : సైన్స్‌తోనే మానవ మనుగడ ముడిపడి ఉందని మున్సిపల్ చైర్మన్ నరేందర్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని కాకతీయ పాఠశాలలో బుధవారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను పరిశీలించి మాట్లాడారు. అదేవిధంగా కమ్మదనం బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు చేసిన ప్రయోగాలను పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్స్‌పాల్ హేమలత పరిశీలించారు. కార్యక్రమంలో అందె బాబయ్య, మురళి, యుగంధర్, వంశీకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆమనగల్లు : పట్టణంలోని లెనోరా ఫ్రైడ్ హైస్కూల్‌లో సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో సైన్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులచే పలు ప్రయోగాలు చేయించారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ లలిత్ కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ అస్రఫ్ అచారత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదిబట్ల : ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగుళూరు నలంద గ్రామర్ హైస్కూల్, ఆదిబట్ల ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. వివిధ వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఈవో వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ కుంట్ల మానిక, నలంద పాఠశాల ప్రిన్సిపాల్ బెల్లి వెంకటేశం, ఆదిబట్ల ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం వర్కాల పరమేశ్, ఉపాధ్యాయురాలు బాబ్లీ, విద్యార్థులు పాల్గొన్నారు.

తుర్కయాంజాల్ : విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని కొహెడ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం తిరుపతీబాయి అన్నారు. బుధవారం కొహెడ ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ డేను పురస్కరించుకొని విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలను ప్రారంభించగా.. విద్యార్థులు సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్‌రాజ్, లక్ష్మణ్, గోపాల్‌రెడ్డి, నరసింహ, రాధామాధవి, కొండయ్య, మంజుల పాల్గొన్నారు.

షాద్‌నగర్‌రూరల్ :కమ్మదనం గురుకుల పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన

నిధులు మంజూరు చేయండి

వనస్థలిపురం, ఫిబ్రవరి 28 : పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని బీఎన్ రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. బుధవారం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎన్‌రెడ్డినగర్ నగర శివార ప్రాంతం అయినందున చాలా అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కొత్త కాలనీలు ఏర్పాటు అవుతున్నందున మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రహదారులు, విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు, సంక్షేమ భవనాల నిర్మాణానికి సహకరించాలని కోరారు.

హయత్‌నగర్ : నగర శివారు ప్రాంతమైన హయత్‌నగర్ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్‌ను ప్రధాన కార్యాలయంలో హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లోని రోడ్లు, పలు కాలనీలకు విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు, సంక్షేమ భవనాలు ఒక్కొక్కటిగా ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషిచేయాలని కోరారు.

పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 28 : పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని హయత్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య అన్నారు. హయత్‌నగర్ సర్కిల్ టౌన్ లేవల్ ఫెడరేషన్ సమావేశంలో హయత్‌నగర్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ యాదయ్య మాట్లాడుతూ సర్కిల్ వ్యాప్తంగా పారిశుధ్య పనులను పకడ్బందీగా చేయడంతో పాటుగా గార్బేజీ వర్జబుల్ పాయింట్స్ వద్ద చెత్త వేయకుండే చేసి పాయింట్స్‌ను ఎలిమినేట్ చేయాలన్నారు. హయత్‌నగర్ సర్కిల్‌లోని నాలుగు డివిజన్లలో వర్జబుల్ పాయింట్స్‌ను జీవో చేయాలని ఆయన సూచించారు. పారిశుద్ధ్య పనులపై ఆర్పీలు, ఎస్ఎస్ఏలు, సాట్ డ్రైవర్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. చెత్త వేసే పాయింట్లను తొలగించే క్రమంలో ఆయా ప్రాంతాల్లోని ప్రజలతో మాట్లాడి చెత్త వేయకుండా అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి బలరాం , ఎఎంఓహెచ్ లావణ్య , టౌన్ లేవల్ ఫెడరేషన్ నాగభుషిణి, మహిళా సంఘాల, రిపోర్స్ పర్సన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక హోమం

చంపాపేట, ఫిబ్రవరి28: సంకష్టహర చతుర్థి పూజా కార్యక్రమాల్లో భాగంగా చంపాపేట డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్‌లోని శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో కొలువై ఉన్న మహాగణపతికి ఆలయ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో సామూహిక హోమాలు, శాంతి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం భక్తులు అధిక సంఖ్యలో ఆలయంలో బా రులు తీరి మహాగణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు, సామూహిక హోమాలు నిర్వహించారు.